క్లుప్తంగా

తడి, పొడి చెత్తపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న డీఎల్‌పీవో రాంబాబు

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా శనివారం విద్యార్థులకు తడి, పొడి చెత్తపై డీఎల్‌పీవో రాంబాబు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపును పరిశీలించారు. కార్యక్రమంలో కార్యదర్శి హరీశ్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

జెడ్పీచైర్మన్ పాదయాత్ర విజయవంతం చేయండి

మంథని: ముత్తారం మండలంలో 25 నుంచి ప్రారంభమయ్యే జెడ్పీచైర్మన్ పుట్ట మధు పాదయాత్రను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్‌గౌడ్ కోరారు. శనివారం మంథని మండలం లక్కేపూర్ గ్రామంలో పర్యటించి పాదయాత్ర విజయవంతం కోసం చర్చించారు.

ఆర్థికసాయం అందజేత



నగదు అందజేస్తున్న ఐలయ్యయాదవ్

ఓదెల: మండలంలోని కొలనూర్ గ్రామపంచాయతీలో కార్మికుడిగా పనిచేసిన బషీర్ శనివారం గుండెపోటుతో మృతిచెందాడు. కాగా అతడి కుటుంబానికి రైతు సమన్వయ సమితి మండల డైరెక్టర్ బండారి ఐలయ్యయాదవ్ రూ.10వేలు శనివారం అందజేశారు. పెద్దపల్లి మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ఐరెడ్డి వెంకటరెడ్డి, కార్యదర్శి భానుప్రసాద్ మాజీ సర్పంచ్ సామ ఢిల్లీ శంకర్, ఆర్‌ఎంపీ డాక్టర్ సిరిశెటి సత్తిబాబు, గోర్‌జాన్, అఫ్జల్ పాల్గొన్నారు.

నిరుద్యోగులతో చెలగాటం

సుల్తానాబాద్: రాష్ట్రప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ అజయ్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష రెండోసారి రద్దు కావడానికి ప్రధాన కారణం రాష్ట్ర ప్రభుత్వమేనని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు బ్యాంకు కోసం నోటిఫికేషన్లు ఇస్తూ పేపర్ లీకేజీలతో కుట్రపూరితంగా నిరుద్యోగుల జీవితాలను రోడ్డుకి ఈడుస్తున్నారని మండిపడ్డారు. టీఎస్‌పీఎస్సీ ని రద్దుచేసి చేసి చైర్మన్, సెక్రటరీ, సీఎం కేసీఆర్ బహిర్గతంగా క్షమాపణ చెప్పాలని, సీఎం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ఫొటోగ్రాఫర్ కుటుంబానికి చేయూత



చెక్కు అందజేస్తున్న ఫొటోగ్రాఫర్లు

సుల్తానాబాద్‌రూరల్: సుల్తానాబాద్ మండల ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యుడు, ఫొటోగ్రాఫర్ పులి రాజు అకాల మరణం చెందాడు. కాగా శనివారం రాష్ట్ర ఫొటో, వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం, జిల్లా ఫొటో, వీడియోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.10వేలు బాధిత కుటుంబానికి అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్, మండల అధ్యక్షులు ఎల్లరాజు, రమేశ్, గంధం రాజేశ్, తిరుపతి, సంపత్, చింటు, శివ పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ దినోత్సవం

గోదావరిఖనిటౌన్: పట్టణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఎన్‌ఎస్‌ఎస్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వలంటీర్లు పిచ్చిమొక్కలను తొలగించి కళాశాల పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కలందర్ బాషా, ఎన్‌ఎస్‌ఎస్ పీవో ఎం.నరేశ్, పి.సంగీత, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కులవృత్తుల్లో ఇతరుల జోక్యమా!

పెద్దపల్లిరూరల్: రజక, నాయీబ్రాహ్మణ కులవృత్తులపై ఆధారపడ్డ వారికి అన్యాయం చేసేలా ఇతర కులాల వారికి రాయితీలు అందించడం సరికాదని రజకసంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రజకులు, నాయీబ్రాహ్మణులకు ఇచ్చే ఉచిత విద్యుత్‌ను ఇతర కులాల వారికి ఇవ్వడం ఆయా కులాలపై ఆధారపడ్డ వారి పొట్ట కొట్టడమేనన్నారు. సమావేశంలో నాయకులు జగదీశ్, వెంకటేశం, సంపత్, కుమారస్వామి, శ్రీనివాస్, కనకయ్య, రాజు, సదయ్య తదితరులు ఉన్నారు.

ప్రత్యేక పూజలు.. నైవేద్యాలు



కోల్‌సిటీ: అన్నదానంలో మేయర్ అనిల్‌కుమార్



సుల్తానాబాద్: నైవేద్యం సమర్పిస్తున్న భక్తులు



ఫెర్టిలైజర్‌సిటీ: గౌతమినగర్‌లో..



యైటింక్లయిన్‌కాలనీ: గణపతి హోమంలో భక్తులు

కోల్‌సిటీ: రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణనాథునికి మేయర్ బంగి అనిల్‌కుమార్, జీవనలత దంపతులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ సీహెచ్.నాగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్‌రావు, ఎస్‌ఈ చిన్నారావు, ఈఈ సుచరణ్, డీఈలు జమీల్, హన్మంత్‌నాయక్, కార్పొరేటర్ బాల రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

పెద్దపల్లిరూరల్: జైబోలో గణేశ్‌మారాజ్‌కీ.. అంటూ గణపతి మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అనంతరం అన్నదానాలు చేస్తున్నారు.

ఎలిగేడు: వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా శనివారం 6వ రోజు ఎలిగేడు మండంలోని 12 గ్రామాల్లో వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

రామగుండం: గణపతి నవరాత్రోత్సవాల్లో రామగుండం రైల్వేకాలనీలో ఏర్పాటు చేసిన గణనాథుడు చూపరులను ఆకట్టుకుంటోంది. గణనాథుడితో పాటు ఏర్పాటు చేసిన బాలాజీ విగ్రహం ఆకర్షనీయంగా ఉంది.

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీలోని తెలంగాణ చౌరస్తా సమీపంలో నెలకొల్పిన గణపతి మండపం వద్ద గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం గణపతి హోమం నిర్వహించారు. గణపతి మండపాల వద్ద అన్నదానం చేశారు.

వినాయకుడికి లక్ష వస్త్రం అలంకరణ

ముత్తారం: మండలంలోని అడవిశ్రీరాంపూర్‌లో వినాయకుడికి శనివారం ఎంపీటీసీ దొడ్డ గీతారాణి–బాలాజీ దంపతులు లక్ష వస్త్రం (జంద్యం) సమర్పించారు.

రామగిరి: మండలంలోని ఆయా గ్రామాల్లోని వినాయక మండపాల్లో శనివారం మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా మండపాల్లో అన్నదానం చేశారు. వైస్ ఎంపీపీ కాపురబోయిన శ్రీదేవి, సర్పంచ్ అల్లం పద్మ పాల్గొన్నారు.

50 రకాల నైవేద్యాలు సమర్పణ

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ గౌతమినగర్‌లోని శ్రీ అభయంజనేయ స్వామి దేవాలయంలో వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం వినాయకుడికి భక్తులు 50 రకాల నైవేద్యాలను సమర్పించారు.

216 రకాల నైవేద్యాలు..

సుల్తానాబాద్: సుల్తానాబాద్ మండల కేంద్రంలోని శివాలయంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద 216 రకాల నైవేద్యాలను వ్యాపారులు సమర్పించారు. శనివారం రూ.లక్ష రాకపోకలతోపాటు ప్రత్యేక పూజలను ఆలయ కమిటీ చైర్మన్ అల్లంకి సత్యనారాయణ, వ్యాపారులు అశోక్, శ్రీనివాస్ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యేలు విజయరమణారావు, బిరుదు రాజమల్లు, ఎంపీపీ బాలాజీరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర మౌనిక, వైస్‌చైర్మన్ బిరుదు సమత పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత నగరంగా రామగుండం



స్టీల్ బ్యాంకును ప్రారంభిస్తున్న మేయర్

జ్యోతినగర్: రామగుండం నగరపాలక సంస్థను ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మేయర్ డాక్టర్ అనిల్‌కుమార్ కోరారు. శనివారం కార్పొరేషన్ నాలుగో డివిజన్ కృష్ణానగర్‌లో సింధూర మహిళా స్వశక్తి సంఘం ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంక్‌ను కమిషనర్ సీహెచ్ నాగేశ్వర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. వేడుకల్లో ప్లాస్టిక్, పేపర్ ప్లేట్ల వినియోగంతో ఖర్చు పెరగడం, అనారోగ్యం, పర్యావరణానికి నష్టం కలుగుతుందన్నారు. వాటికి ప్రత్యామ్నాయంగా స్టీల్ పాత్రలు ఉపయోగించడం అన్నింటికీ ఎంతో మంచిదన్నారు. కార్యక్రమంలో స్వశక్తి మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

'స్వచ్ఛ పెద్దపల్లిగా తీర్చిదిద్దుదాం'



ప్రతిజ్ఞ చేయిస్తున్న కమిషనర్ వెంకటేశ్

పెద్దపల్లిరూరల్: పట్టణాన్ని స్వచ్ఛ పెద్దపల్లిగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్ కోరారు. పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో శనివారం స్వచ్ఛతాహీసేవా నిర్వహించారు. ఇళ్లలోని చెత్తను తడి, పొడిగా వేరు చేసి సిబ్బందికి అందించాలన్నారు. అనంతరం స్వచ్ఛ సర్వేక్షణ్ ప్రతిజ్ఞ చేయించారు. మేనేజర్ శివప్రసాద్, ఏఈ సతీశ్, సురేందర్, కుమారస్వామి, సంపత్ పాల్గొన్నారు.

చెత్త, ప్లాస్టిక్ కవర్లు డ్రైనేజీలో వేయొద్దు



మాట్లాడుతున్న కమిషనర్ మల్లికార్జున్

సుల్తానాబాద్: రోడ్డుపైకి పిచ్చిమొక్కలు, ఇతర మొక్కలు రాకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్ పారిశుధ్య కార్మికులకు సూచించారు. శనివారం పట్టణంలో 2, 4, 5వ వార్డులతో పాటు శివాలయం వీధి, కూరగాయల మార్కెట్ సంతలో ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ చెత్త, ప్లాస్టిక్ కవర్లు డ్రైనేజీలో వేయొద్దని ప్రజలకు సూచించారు. కౌన్సిలర్ గాజుల లక్ష్మి, రాయమల్లు, సిబ్బంది నాగరాజు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు

కూరగాయల మార్కెట్ పరిశీలన

కూరగాయల మార్కెట్‌ను మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మార్కెట్‌లోని పరిసరాలను పరిశీలించి కూరగాయల వ్యర్థాలను ఇష్టానుసారంగా పారవేయకుండా పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, లేకుంటే హోల్‌సేల్ దుకాణదారులకు జరిమానా విధిస్తామని తెలిపారు. డెంగ్యూ మలేరియా వంటి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా వార్డుల్లో ఫాగింగ్ మిషన్ ద్వారా దోమల మందు స్ప్రే చేస్తున్నామని తెలిపారు.

గాయత్రీ విద్యానికేతన్‌లో 'ఆర్ట్ ఆఫ్ పేరెంటింగ్'



సాంస్కృతిక ప్రదర్శనలో విద్యార్థినులు

పెద్దపల్లిరూరల్: తల్లిదండ్రులు తమ పిల్లలతో ఎలా మెలగాలనే విషయాలపై అవగాహన పెంచేందుకు గాయత్రీ విద్యానికేతన్ యజమాన్యం శనివారం ఆర్ట్ ఆఫ్ పేరెంటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ట్రైనర్లు ప్రవీణ్‌కుమార్, శంతన్‌కుమార్, జవహర్‌బాబు అవగాహన కల్పించారు. పిల్లలు తల్లిదండ్రుల మధ్య సంబంధాలపై అల్లెంకి శ్రీనివాస్ వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ఇచ్చిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కరస్పాండెంట్ రజనీ, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, నవీన్, స్రవంతి పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం



కాట్నపల్లిలో అవగాహన ర్యాలీ

సుల్తానాబాద్‌రూరల్: పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా ఉంటామని ఎంపీపీ బాలాజీరావు అన్నారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలోని భూపతిపూర్‌లోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో శనివారం స్వచ్ఛతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పరిసరాలను శుభ్రపరిచారు. సర్పంచ్‌లు కవ్వంపల్లి జమున, ఎంపీడీవో శశికళ, కార్యదర్శి మానస ఉన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రామగిరి మండలం ముస్త్యాల సర్పంచ్ లావణ్య గ్రామ ప్రజలకు సూచించారు. ఈమేరకు శనివారం గ్రామంలో తిరుగుతూ గ్రామ పంచాయతీ సిబ్బందితో దోమల మందు స్ప్రే చేయించారు.

ఈవీఎంలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న సర్పంచ్

సుల్తానాబాద్‌రూరల్: రానున్న ఎన్నికల్లో ఓటు వేసేందుకు ఉపయోగించే ఈవీఎంలపై ఓటుహక్కు ఉన్నవారికి అవగాహన ఉండాలని సర్పంచ్ వీరగోని సుజాత అన్నారు. సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలో ఈవీఎం, వీవీప్యాట్ ద్వారా ఓటు వేయడం ఎలా అనే దానిపై అవగాహన రథం ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పులి అనుష, కార్యదర్శి ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

చట్టసభల్లో ఓబీసీ రిజర్వేషన్ల బిల్లు పెట్టాలి

సుల్తానాబాద్: చట్టసభల్లో ఓబీసీ రిజర్వేషన్లపై బిల్లు పెట్టేలా ఒత్తిడి తీసుకురావాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ నాయకులు స్వామి వివేక్ పటేల్ రాజ్యసభ సభ్యులను కోరారు. శనివారం ఢిల్లీలో పార్లమెంటు సమావేశాల నేపథ్యంలో రాజ్యసభ సభ్యులైన పద్దిరాజు రవిచంద్ర, దీకొండ దామోదర్ రావును కలిసి విన్నవించారు. దీనికి రాజ్యసభ సభ్యులు సానుకూలంగా స్పందించారని, రానున్న సమావేశాల్లో తమ పక్షాన ఓబీసీ రిజర్వేషన్ల బిల్లు గురించి చర్చిస్తామని హామీ ఇచ్చినట్లు వివేక్ పేర్కొన్నారు. ఆయన వెంట బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాడూరు శ్రీమాన్, బీసీ సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.

క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ధర్మారం: మండల కేంద్రంలో జంక్షన్ విస్తరణ, ఫోర్‌లైన్ డివైడర్, డ్రైనేజీ నిర్మాణాలకు ప్రభుత్వం రూ.14.50 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాసూరి శ్రీధర్ ఆధ్వర్యంలో శనివారం ధర్మారం అంబేద్కర్ చౌరస్తాలో సీఎం కేసీఆర్, మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.

ఘనంగా ఎమ్మెల్యే కోరుకంటి జన్మదిన వేడుకలు



రామగుండం: సైకిళ్లు అందజేస్తున్న ఎమ్మెల్యే



యైటింక్లయిన్‌కాలనీ: కేక్ కట్ చేస్తున్న నాయకులు



జ్యోతినగర్: ఎన్టీపీసీ లేబర్ గేట్ వద్ద కేక్ కటింగ్

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని గోలివాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థినులకు శనివారం 'గిఫ్ట్ ఏ స్మైల్' చిరు బహుమతిగా రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సైకిళ్లు అందజేశారు. పాఠశాల ప్రాంగణంలో పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు నిర్వహించారు. సర్పంచ్ ధర్ని రాజేశ్, వైస్ ఎంపీపీ లక్ష్మి ఉన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. శనివారం స్థానిక తెలంగాణ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. కాలనీ పట్టణ అధ్యక్షుడు సదయ్య, టీబీజీకేఎస్ ఆర్జీ–2 వైస్ ప్రెసిడెంట్ ఐలి శ్రీనివాస్, నాయకులు గోపాల్‌రావు, జక్కుల దామోదర్‌రావు, బాలరాజు, రాంచందర్ పాల్గొన్నారు.

జ్యోతినగర్: ప్రాజెక్టు లేబర్ గేట్ ఏరియాలో కార్మిక సంఘం నాయకులు భూమయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఐదో డివిజన్ మల్కాపూర్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో కార్పొరేటర్ కృష్ణవేణి 108 కొబ్బరి కాయలు కొట్టి పూజలు చేశారు. మేడిపల్లి సెంటర్‌లో ఎన్టీపీసీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అన్నదానం చేశారు.

విద్యార్థులకు ప్యాకెట్ మనీ

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ జన్మదినం పురస్కరించుకొని శనివారం రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్‌లోని ఎల్కలపల్లి గేట్, లక్ష్మీపురం అంగన్‌వాడీ కేంద్రాల్లో 30మంది చిన్నారులకు జ్యోతి గాంధీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ పద్మ చేతుల మీదుగా ప్యాకెట్ మనీ ఇచ్చారు.

అంగన్‌వాడీ టీచర్లకు చీరలు అందజేత

గోదావరిఖనిటౌన్: ఎమ్మెల్యే కోరుకంటి చందర్ జన్మదినాన్ని పురస్కరించుకొని జ్యోతి గాంధీ ఫౌండేషన్ నిర్వాహకుడు దయానంద్‌గాంధీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రైవేట్ హాల్‌లో అంగన్‌వాడీ టీచర్లకు చీరలు పంపిణీ చేశారు.

పారిశుధ్య కార్మికులకు..

గోదావరిఖనిటౌన్: ఎమ్మెల్యే కోరుకంటి చందర్ జన్మదినం సందర్భంగా స్థానిక 29వ డివిజన్‌లో బీఆర్‌ఎస్ రామగుండం కోఆర్డినేటర్ చింటూ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు, బస్తీ మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

దివ్యాంగుల పాఠశాలలో..

గోదావరిఖనిటౌన్: పట్టణంలోని మనో చైతన్య మానసిక దివ్యాంగుల పాఠశాలలో బీఆర్‌ఎస్ నాయకులు అచ్చె వేణు ఆధ్వర్యంలో పిల్లలకు స్వీట్లు పంపిణీ చేసి అనంతరం అన్నదానం చేశారు.

గోదావరిఖనిటౌన్: రామగుండం కోఆప్షన్ సభ్యులు రఫీక్, బీఆర్‌ఎస్ మైనారిటీ నాయకులు, యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మదర్సా పిల్లలకు అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు.

సంక్షిప్త వార్తలు

✦అర్హులకే పథకాలు అందించాలి

మంథని: మంథని నియోజకవర్గంలో అనర్హులకు ప్రభుత్వ పథకాలు అందిస్తున్నారని, ఇటీవల విడుదల చేసిన దళితబంధు, బీసీబంధు, మైనార్టీబంధు జాబితాలో అనర్హులే ఎక్కువగా ఉన్నారని కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ అన్నారు. రాజకీయ ప్రయోజనాలు ఆశించి పేద దళితలను విస్మరించి బీఆర్‌ఎస్ బంధువులకు, ఆర్థికంగా ఉన్నవారికి పథకాలు అప్పగించడం సరికాదన్నారు. జాబితాలను పరిశీలించి అనర్హులను తొలగించాలని డిమాండ్ చేశారు.

✦గృహలక్ష్మిలో అన్హరులను తొలిగించాలి

రామగిరి: ప్రభుత్వం ప్రకటించిన గృహలక్ష్మి పథకంలో ఉన్న అన్హరులను తొలిగించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు పబ్బతి రాధారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఎంపీడీవో రమేశ్‌కు వినతిపత్రం అందజేశారు. మండల ఉపాధ్యక్షురాలు జాగిరి రజిత, ఇజ్జగిరి సంధ్య, ఇజ్జగిరి శారద ఉన్నారు.

✦34 మందికి ఉచిత కంటి శస్త్రచికిత్సలు

మంథని: మంథనిలోని ఆయా గ్రామాలకు చెందిన 34 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించినట్లు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యుడు పూదరి దత్తగౌడ్ తెలిపారు. కరీంనగర్ రేకుర్తి కంటి ఆస్పత్రిలో ఆపరేషన్లు చేయించినట్లు పేర్కొన్నారు. బుద్దార్తి సతీశ్, మారుతి, శంషీర్ ఉన్నారు.

✦జోనల్‌స్థాయి పోటీలకు ఎంపిక

జూలపల్లి: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో క్రీడా మండల సమాఖ్య నిర్వహించిన పోటీల్లో స్థానిక జూపిటర్ ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు 14 మంది జోనల్ స్థాయిలో ఆడేందుకు ఎంపికయ్యారు. అండర్–14, అండర్–17 విద్యార్థులు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో ఆడేందుకు ఎంపిక కాగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంది కుమార్, పీఈటీ మహేశ్ విద్యార్థులను అభినందించారు.

✦బీఎస్పీలో చేరిన మాజీ సర్పంచ్

ఓదెల: మండలంలోని పెద్దకొమిర మాజీ సర్పంచ్ జక్కుల వెంకటస్వామి బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్ సమక్షంలో శనివారం పార్టీలో చేరారు.

✦ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

సుల్తానాబాద్: రాష్ట్రంలోని ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఉద్యమకారుల ఫోరం జిల్లా కన్వీనర్ గుండేటి ఐలయ్య యాదవ్ కోరారు. పాత పెట్రోల్ బంక్ వద్ద వినాయక విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. సదయ్యగౌడ్, కాల్వల తిరుపతి, రాజిరెడ్డి ఉన్నారు.

✦బహుజన ఐక్య సంఘం ఎన్నిక

ముత్తారం: మండలంలోని ఖమ్మంపల్లిలో బహుజన ఐక్య సంఘం ఆధ్వర్యంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కులాల నుంచి కమిటీ అధ్యక్షులను, సభ్యులను శనివారం ఆ సంఘం రాష్ట్రం అధ్యక్షుడు భూపెల్లి రాజు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గ్రామ అధ్యక్షుడిగా మంథని సమ్మయ్య, ఉపాధ్యక్షుడిగా కన్నం సత్యనారాయణ, కోశాధికారి అల్లం శంకర్, యూత్ అధ్యక్షుడిగా కర్రె ప్రశాంత్, కార్యదర్శి కొండ సదయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఖమ్మంపల్లి ఎంపీటీసీ అల్లం తిరుపతి, బొల్లంపల్లి రమేశ్, సుధాకర్ ఉన్నారు.

✦మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

సుల్తానాబాద్: మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసల రమేశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ డిమాండ్ చేశారు . శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న సమ్మె నాలుగో రోజుకు చేరింది. సమ్మెను ఆయన సందర్శించారు. మండల అధ్యక్షురాలు లావణ్య, లీలావతి, రత్నమాల, లక్ష్మి, శారద, విజయ, సాయి శృతి, రజిత, లింగయ్య, సాయి, మొండయ్య, లక్ష్మి పాల్గొన్నారు.

ముత్తారం: ముత్తారంలోని మండల విద్యాధికారి కార్యాలయం ఎదుట శనివారం మధ్యాహ్న భోజన నిర్వాహకులు నిరవధిక సమ్మె చేశారు.రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేశ్, మధ్యాహ్న భోజన నిర్వాహకులు పాల్గొన్నారు.

✦నాలుగో రోజుకు చేరిన సమ్మె

జూలపల్లి: మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన సమ్మె నాలుగో రోజుకు చేరుకుంది. ఎంఈవో కార్యాయలం ఎదుట సమ్మె శిబిరంలో పాల్గొని నిరసన తెలిపారు.

బల్దియా సమస్యలపై అదనపు కలెక్టర్‌కు వినతి



వినతిపత్రం అందజేస్తున్న దినేశ్

కోల్‌సిటీ: రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో నెలకొన్న సమస్యలు, అక్రమాలపై చర్యలు తీసుకోవాలని ఫైట్‌ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేశ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీకి శనివారం ఫిర్యాదు చేశారు. రాజకీయ ప్రమేయం లేకుండా అర్హులైన నిరుపేదలకు దళితబంధు ఇవ్వాలని, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని షాపింగ్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేయాలని, డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలని, అవినీతికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న టౌన్‌ప్లానింగ్, జనన, మరణ ధృవీకరణ పత్రాలు మంజూరు చేసే విభాగాలపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

కార్మికసంఘం ఎన్నికలు నిర్వహించాలి



మాట్లాడుతున్న నాయకుడు కౌశికహరి

పాలకుర్తి: బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కర్మాగారంలో కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించాలని కార్మిక సంఘం నాయకుడు కౌశికహరి కంపెనీ అధికారులను కోరారు. శనివారం కంపెనీ హెచ్‌ఆర్ మేనేజర్ గోవిందరావును కార్మికులతో కలిసి ఎన్నికల నిర్వహణపై చర్చించారు. ప్రస్తుత కాంట్రాక్ట్ కార్మిక సంఘం పదవీకాలం ఈనెల 22తో పూర్తయిన నేపథ్యంలో సంఘం నాయకుల రాజీనామాతో సంబంధం లేకుండా ఎన్నికలు నిర్వహించాలన్నారు. బసంత్‌నగర్ సర్పంచ్ కట్టెకోల వేణుగోపాలరావు, పెరుమాండ్ల రమేశ్, మాదాసు శ్రీనివాస్, బత్తిని సతీశ్, కమలాకర్‌రెడ్డి, జాడి శ్రీనివాస్, దొమ్మటి సది, నారాయణ, సందవేన రాజయ్య, రాజునాయక్, దారం తిరుపతిరెడ్డి ఉన్నారు.